# 62) Significant achievements:




## సివిల్ సర్వీసెస్ పరీక్షలపై వెబినార్


వనపర్తి,ఏప్రిల్ 30 ( నిఘా న్యూస్ ) : వనపర్తి లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాలలోని వాణిజ్య శాస్త్ర విభాగం తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం విద్యార్థుల కోసం సివిల్ సర్వీ సెస్ పరీక్షలపై వెబినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన వి. రవి కుమార్ డైరెక్టర్, శాంతా లక్ష్మి ఐఏ ఎస్ అకాడమీ హైదరాబాద్ వారు మాట్లా డుతూ "ప్రతి ఒక్కరు కూడా సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ కా వాలి. గ్రామీణ ప్రాంతం లో చదివే విద్యా ర్థులు తప్పని సరిగా సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్‌లో హాజరుకా వాలని, విజయం సాధించడానికి కావలసిన శ్ర మ, కసి, పట్టుదల వీరిలో ఎక్కువగా ఉంటాయని, వీరం దరూ అత్యున్నత పరీక్షలలో విజయం సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ, పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు సివిల్ సర్వెంట్ అయిన ట్లయితే దేశం యొక్క పరిపాలనా విధానాలు, సంక్షేమ కార్యక్ర మాలు నిజంగా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వా రు ప్రసంగిస్తూ, సివిల్స్ సర్వీసెస్ పరీక్షల ప్రాధా న్యత, పరీక్షల తీరు, సిలబస్, విజయం సాధించా లంటే అనుసరించాల్సిన వ్యూ హాల గురించి విద్యార్థులకు వివరంగా వెల్లడిం చారు. విద్యార్థులు అడి గిన అనేక రకాల సందేహా లకు వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఒక "టాలెంట్ హం ట్" కార్యక్రమానికి నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కన బరిచిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేశారు. వీరికి సివిల్ సర్వీసెస్ కి కావాల్సిన కోచి ంగ్‌లో రాయితీ ఇవ్వడానికి కూడా వి. రవి కుమార్ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందోజి రావు, వైస్ ప్రిన్సిపాల్, వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, టి. యస్. కె. సి. విభాగ కోఆర్డినేటర్ వి. సురేందర్ రెడ్డి, అధ్యాపకులు కె. రమేష్, ఉమా, వెంకటేష్, రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, మల్లికార్జున్, విజ యలక్ష్మి సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

1) Awareness on "Civil services examination" has been conducted by Department of Commerce on 29th April, 2021.




2) Amulya student of BSC BZC got state 3rd rank in Botany, CPGET exams.





శ్రీనివాస్ కు పి హెచ్ డి డాక్టరేట్ డిగ్రీ ప్రదానం

వనపర్తి (నిఘా న్యూస్) : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఎన్‌సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్. శ్రీనివాస్‌కు ఉస్మానియా యూని వర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగం పి హెచ్ డి డిగ్రీ ని ప్రధానం చేసింది. కేరళ కేంద్రీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గా పనిచేస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రముఖ ప్రొఫెసర్ హెచ్.వెంకటేశ్వర్లు పరిశోధన పర్యవేక్షణలో "ఆన్లైన్ షాపింగ్ వినియోగదారుల ప్రవర్తన- తెలంగాణ గ్రామీణ పట్టణ ప్రాంతాల వినియోగ దారుల తులనాత్మక అధ్యయనం" అనే అం శంపై పరిశోధన చేశారు.పి హెచ్ డి కి సంబంధించి తుది వైవా- వొస్ ను వాణిజ్య శాస్త్ర విభాగం, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ విభాగాధిపతి లు ప్యానెల్ ఎగ్జామినర్స్ అధ్వర్యంలో నిర్వహించి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్టు ప్రకటించినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.

3) Our faculty N.Srinivas Asst. Prof of Commerce awarded PhD from Osmania University.


ఈనాడు
epaper.eenadu.net

# పరుగెడితే పతకమే

● పల్లె నుంచి జాతీయ స్థాయి క్రాస్‌కంట్రీ పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, వనపర్తి

గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన క్రీడాకారులు ఎలాంటి శిక్షకులు లేకుండానే పరుగుపై ఉన్న ఆసక్తితో జిల్లా, రాష్ట్ర పోటీల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదిగారు. క్రీడలే శ్వాసగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా.. సమస్యలను అధిగమించి ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతా వ్యవసాయ కుటుంబ నేపథ్యం ఉన్నవారే. శిక్షకులు ఉంటే ఇంకా ఉన్నతశిఖరాలకు ఎదిగి పుట్టిన ఊరికే కాకుండా దేశానికే పేరు తీసుకువస్తామని అథ్లెట్లు పేర్కొంటున్నారు. వనపర్తి జిల్లా నుంచి ముగ్గురు అథ్లెట్లు ఈ నెల 21న హరియాణా రాష్ట్ర రాజధాని చండీగఢ్‌లో జరిగే జాతీయ స్థాయి క్రాస్‌కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ స్థాయికి ఎదిగిన తీరుపై వారి అభిప్రాయాలు ఇలా..

పరుగుపందెంలో సన్నద్ధమవుతున్న సంతోష్

**చిన్నప్పటి నుంచే ఆసక్తి**

మాది ఖిల్లాగణపురం మండలం దేవబండ తండా. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రాస్‌కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 8 కిలోమీటర్ల పోటీలో జాతీయస్థాయికి ఎంపికయ్యా. మాది మారుమూల పల్లెటూరు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. మా ఊర్లోనే రోడ్డుమీద స్నేహితులతో కలిసి పరుగుపందెం వేసుకునేవాడిని. జిల్లా స్థాయి పరుగుపందెంలో ఆడినప్పుడు వనపర్తిలోని వ్యాయామోపాధ్యాయుడు చేరదీసి ప్రోత్సహించడంతో ఊర్లోనే నిత్యం సాధన చేస్తున్నా. మా అన్న కూడా క్రీడాకారుడు. ఆయన కూడా నాకు స్ఫూర్తి. నాన్న లేడు. అమ్మ హైదరాబాద్‌లో ఉంటోంది. నేనొక్కణ్నే ఊర్లో ఉంటున్నా. రోజు తెల్లవారుజాము 4 గంటలకే లేచి సాధన చేసి వంట చేసుకుని వనపర్తి డిగ్రీ కళాశాలకు వెళ్లి తరగతులకు హాజరవుతాను. అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్‌లో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

– సంతోష్, 8 కిలోమీటర్ల అంశంలో ఎన్నిక, ఖిల్లాగణపురం

Date : 11/02/2021 EditionName : TELANGANA( WANAPARTHY ) PageNo : 01

4) Santhosh student of BA selected for national level athletic cross country competitions held at Haryana on 21st February, 2021.



ఈనాడు
epaper.eenadu.net

# జనహితం.. సేవాపథం

• నేడు ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం

• జాతీయస్థాయిలో పాలమూరు విద్యార్థుల ప్రతిభ

Date : 24/09/2020 EditionName : TELANGANA( WANAPARTHY ) PageNo : 02

5) MD.Khaka student of BCOM Participated pre-RD camp at Ahmedabad ,Gujarath.




ఈనాడు
epaper.eenadu.net


# కళాశాలలో రాష్ట్ర స్థాయి వెబినార్ కార్యక్రమం

సమీక్షలో పాల్గొన్న అధ్యాపకులు

Date : 17/05/2020 EditionName : TELANGANA ( WANAPARTHY ) PageNo : 02

6) Department of Commerce organized National webinar on “ Covid-19 effect on Higher education”.




7) Webinar on "English and Communication skills for present Era "on 26 June 2021 organized by Department of English.
8) Our institutions 10 NCC cadets participated in army attachment camp & 2 cadets participated in Orissa coastal trekking camp.
9) Department of Physics organized a Webinar" Vibrational spectroscopy in Virology" on 20th May 2020.